# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 16-02-2016**

ఈ ఏడాది ఆగష్టు 12 నుండి 23 వరకు జరిగే కృష్ణా పుష్కరాలకు రూ. 825.16 కోట్లు ఖర్చు అవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. వివిధ శాఖల ద్వారా చేపట్టే ఈ పనులకు 2016-17 బడ్జెట్ లో నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. ఆర్ అండ్ బి, నీటిపారుదల, పంచాయితీ రాజ్ శాఖల ద్వారా రహదారులు, స్నాన ఘట్టాలు, మంచి నీటి నల్లాలు, తదితర నిర్మాణాల కోసం రూ. 744.85 కోట్లు ఖర్చవుతాయని అంచనా. ఈ నిధులను 2016-17 బడ్జెట్ లో అంతర్భాగం చేయాలని సిఎం చెప్పారు. వాటికి అదనంగా రూ. 80.31 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా విడుదల చేయాలని సిఎం ఆదేశించారు. భక్తులకు సౌకర్యం కల్పించే విషయంలో నిధులకు కొరత లేకుండా చూడాలని చెప్పారు.

**సిపిఆర్ఓ టు సిఎం**